# రాగమాలిక

జానకి రాజ్

**అక్షయమైన మకరందాన్ని**

**అణువణువూ నింపుకుని**

**మై డియరెస్ట్ మోస్ట్ లవబుల్ సన్‌బర్డ్,**

**నీ చిన్నారి చిట్టిగూట్లో**

**నే 'ఆలో' కుసుమోచ్ఛయమౌతాను.**

**నిరంతరం నన్నాస్వాదించు,**

**నే ఫలవంతమౌతాను...**

**పరిపూర్ణమౌతాను!**

కింగ్స్‌బంచ్ ఐస్‌క్రీంలో, కాకరకాయ రసం కలిసి నట్టుంది ఆ గది వాతావరణం.

అస్తవ్యస్తంగా ఉన్న పాంట్లూన్ నైట్ సూట్లో... సుడిగాలికి చెదిరిన 'చమేలీరాశి'లా ఉంది ధీర.

నిన్నా, మొన్నటి దాకా... దేవులపల్లి వారి 'స్వేచ్ఛాగానాని'కి ప్రతిబింబంలా ఎగిరీ, దూకీ... ఇప్పుడిలా దీనాతిదీనంగా, ఓ 'ఎయిడ్స్' విక్టిమ్లా దిక్కుతోచక గదిలో పడుండటం...

దుస్సహంగా...పరువు తక్కువ పన్లా ఉందా పిల్లకి.

పోనీ...

తిన్నగావెళ్ళి చొక్కాపుచ్చుకుని "పోరా బోడి, నీ తాతలాంటోణ్ణి చేస్కుంటా" అన్చెప్పేసొస్తే...

మరేం పుట్టిమునగదు.

వాళ్ళ తాత అడ్రసిచ్చి "పోతే పో" అన్నా అంటాడు...

తిక్క పీనుగ!

మనిషికి ఒళ్ళంతా అంత కొవ్వూ, పైత్యమేంటో అసలు.

అక్కడికీ ప్రపంచానికి తానొక్కడే మన్మధుడూ, నాధుడూ అయినట్టు... మొహంలో ప్రచండంగా ఓ సుత్తి సోఫిస్టికేటెడ్ ముద్ర!

అంతే...

ఒద్దనుకున్నా పీకనొక్కబుద్దేస్తుంది... కచ్చగా గొణుక్కుంది.

"నువ్వు పాలమీగడ తరగల్లోంచి వస్తే నాకేం? పుచ్చిపోయి, పురుగులు కారుకుంటూ వస్తే నాకేం?" అన్నట్టు భావరహితంగా, శూన్యంలోకి చూస్తున్నట్టుంటుంది ఆ మానవుడి వాలకం.

ఇహక్కడితో... వలపు చందనాలు పూస్కున్న ఒళ్ళుకాస్తా పొగలూ సెగలూ కక్కుతుంది.

అదేంటో అసలు మనసొచోట నిలవదు, కాలాగదు.

ఏదో అలజడి, కొంపలంటుకుపోతున్నట్టు.



పుట్టి బుద్ధెరిగాక ఇలా కుడితిలో పడ్డ ఎలకలా, అఘ్టగాడిదలా ఎప్పుడైనా ప్రవర్తించిందా?

పైగా... ఎన్నడూలేంది భూత, భవిష్యత్, వర్తమానాల గురించి పుంఖాను పుంఖాలుగా ఆలోచన్లు!

మళ్ళీవాటికి సీక్వెన్సు దొరక్క మాడు పగలేస్కోటం.

ఛ...

ప్రేమలో పడ్డే...



క్లాసులెగ్గొట్టి, ఆటోలో చచ్చీచెడి ఇరుక్కుని... మిస్సవుతామనుకున్న మూవీని మొదట్నుంచీ వీక్షిస్తున్నంత థ్రిల్లింగా...

మిల్కీబార్ని చప్పరిస్తున్నంత టేస్టీగా... ఉంటుందనే మిత్ర దరిద్రులగ్గానీ...

"ధీరక్కా...క్కా, మా స్కూల్ హెడ్‌బోయ్ 'వేదభాను' జెరెమిజోర్డాన్కి ఫ్రాటర్నల్ ట్విన్ బ్రదర్లా ఉంటాడు. నే పీకల్దాకా ప్రేమిస్తున్నా..."

అని గీరగా చెప్పే పక్కింటి ఎనిమిదో తరగతి గుంటగ్గానీ అసలదంటే తెల్సా? లేక తనకే జ్ఞానోదయం కాలేదా అన్నది తెలీక సతమతమౌతోంది ధీర.

★ ★ ★

కళ్ళల్లో, నోట్లోపడ్తూ ఎగుర్తూండే జుట్టును సంస్కరించి, ఎన్నడూ లేంది పొందిగ్గా అడుగులో అడుగేస్కుంటూ వచ్చిన ధీరని చూసి...

"గొప్ప కళాఖండంలా ఉన్నావురా!"

అంటూ మెచ్చుకుంది జయంతి ఆ పిల్ల బుగ్గలాగుతూ.

"నయం... చావుతప్పి కన్ను లొట్టపోయిన అక్కుపక్షిలా లేనూ? మా ఇంటి మీద దుష్టద్వయం ముట్టడి, ఎంత దుర్భరమైన సోదంటే...

ఎండురొయ్యల డబ్బాలో దూరి మూతేస్కున్నట్టే.

భరించలేక... మా గేటుకి తాళమేసుంటే దూకి మరీవచ్చేశాను"

"పెళ్ళిసంబంధాలా?" నవ్వాపుకుంటూ ఆరాతీసింది జయంతి.

"నా మొహం. పై బ్రాయిడ్సనీ, గర్భసంచి కాన్సరనీ, మెనోపాజల్ సింధ్రోమనీ, ఆ చెత్తనీ, ఈ చెత్తనీ ఇంట్లో వారానికోసారన్నా డిబేట్లుంటాయి.

అవన్నీవింటే సెక్సంటే డోకొచ్చి, సంసారమంటే మదిరోసి మఠాలు పట్టిపోతారు జనం.

ఎప్పుడో అరవై దాటాయి గదా 'కృష్ణా... రామా' అనుకోవాలా?

ఊహు...

మునలావిడ ఒక్కత్తీ వెయ్యిమంది పృచ్ఛకుల పెట్టు.

"ఎందుకే... 'పిష్ట పేషణం' అన్నానని ...టికెడు డీసెన్సీగానీ, చెంచాడు ఇంటెలిజెన్సీగాని లేవంటే లేవు. నువ్వో 'సన్నాసి ప్రొడక్టువ'ని గట్టిగా తిట్టేసింది... దుర్మార్గురాలు!"

"ఛ... మీ నాయనమ్మేగా! తప్పుకాదూ?' మందలించింది జయంతి.

"నీకేం తెల్సక్కా, నా బాధలు. టీవీ ముందు కూర్చుంటానా... రాంబాణంలా ఎక్కడున్నా సరే గురి తప్పకుండా ఠయ్ మనొచ్చేసి నామొహంలో ఫీలింగ్స్ గమనిస్తూ కూర్చుంటుంది.

'ఇదేం హింస'... అన్నామనుకో, అసలు నీ ఇంటెలిజెన్స్ కోషంట్ యాభై దాటుతుందా?' అని ఎదురు దబాయిస్తుంది. నా అంత అమాయకప్పు ఈ ప్రపంచంలో నేనేట. ఓ సారెందుకో తిక్కరేగి "ఐహేట్యు బీ పెస్టర్డ్" అన్నానని గంటలో యూనివర్సిటీ ప్రిన్సిపాల్ని కలిసి 'నా మనవరాల్కి... ఆస్థమా - ఇంటి పరిసరాలు పడట్లేద'ని చెప్పి ఒప్పించి హాస్టల్లో పడేసింది.

నెల్రోజులుంటే...

ఒక్కసారన్నాతన్రాలేదు. తాతగార్ని రానీ లేదు. బాధంటే ఏమిటో మొదటిసారి తెల్సుకున్నాను.

అలాగన్జెప్పి ఇంటికొచ్చేస్తానంటే నడ్డి విర్చేస్తుంది.

చివరికో రోజు నేనే ఫోన్ చేసి...

'పిచ్చినానమ్మా! లైఫంటే ఇదీ? దీన్ని నేను పిండుకు తాగేస్తున్నాను. మొన్నామధ్య ఫ్రెండ్సందరం కూర్చుని సిగరెట్లు కాల్చాం వింటర్ కదా! భలే థ్రిల్లయ్యాన్లే' అని నోటికొచ్చిందల్లా కూసి... పావుగంటకల్లా ఇంట్లో ఉన్నాను పెట్టే బేడాతో సహా."

ఆ పిల్ల కృష్ణ లీలల్లా చెప్తూంటే నవ్వాగదు జయంతికి.

"ఇప్పటికీ... నేను సిగరెట్ల యాడ్స్ చూస్తూంటే ఆవిడ శరీరోష్ణోగ్రత నూటారు డిగ్రీల ఫారన్ హీట్‌కి చేర్తుంది."

అప్పటికే ఫ్రిజ్‌లోంచి వేటాడితెచ్చిన వాడీలాల్ ఐస్‌క్రీం హోమ్ పాక్ ముప్పావు వంతు ఖాళీ అయిపోయింది ఆ పిల్ల చేతిలో.

జయంతి యూనివర్సిటీ కాలేజ్‌లో బయోకెమిస్ట్రీ లెక్చరర్. ధీరకూ, ఆమెకూవయోభేదం పదమూడేళ్ళున్నా...

ధీరకు ఆవిడలోని మదర్లీకన్సర్నంటే మక్కువైతే... ఆవిడకి ఆ అమ్మాయిలోని పసితనమంటే ప్రాణం!

అప్పుడప్పుడూ భర్తతో అంటూంటుంది – "ధీరలాంటి కూతురుంటే"... అనీ.

"ఔనూ... మీ మరిది మాణిక్యం లేడాక్కా?"

"మూగ పీనుగనీ... పరమముచ్చు మనోజ్ఞుడనీ తెగ తిడతావుగా అతడెందుకూ..." ఎరగనట్టడి గింది అతగాడి వదిన.

"ఉత్తినే... బెంగుళూరు టెక్స్‌టైల్ ప్లాంట్లో గొప్ప కెమికల్ ఇంజనీరుగా... అందుకనీ.. బట్టలకి రంగులెలా అద్దుతాడో అడుగుదామని ఎప్పట్నుంచో...' తాకీ, నానా విధాలుగా కెలికీ వచ్చేప్పుడు ఏ సోప్‌కేస్ కిందో... ఏ విడిచిన షూలోనో వెర్రిమొర్రిగా రాసిన ఉత్తరమేదో వదిలేసొస్తుంది.

మొదటిసారలా చేసినప్పుడు ఎలాంటి ప్రతిచర్యా కన్పించకపోతే అవమానంతో 'కిరోసిన్లో' ఇంత 'గమేక్సిన్' వేస్కుని తాగెయ్యబుద్ధయ్యింది.

అతను ఐఐటీ స్టూడెంట్. తర్వాత అమెరికాలో 'ఒహియో యూనివర్సిటీ' నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో ఎమ్మెస్ డిగ్రీ తీస్కున్నాడు. అంచేత తెలుగక్షరాలు బుర్రలో ఉన్నాయో, కప్పడిపో

## ఏం గీకుంటాడబ్బా? హౌ కుడ్ యు బి సో లవబుల్ అండ్ కిస్సబుల్ అని గాని రాసేడా... ఏమో!

ఇంకేం చెప్పాలో తోచక మాటలు మింగేసింది.

చెట్టంత మరిదిని రంగులద్దుతున్నట్లూ హించుకుంటే జాలేసింది జయంతికి.

"ఐకాన్ట్ స్టాండ్ దట్ స్టుపిడ్ గర్ల్. ఆ పిల్ల నాన్సెన్సికల్ బిహేవియర్ని గమనిస్తే... నేను వాళ్ళింట్లో గొడ్లుకాసే వాణ్ణను కుంటారు జనం..." అంటూ ఆ మధ్య అతనొహటే గుండెలు బాదుకుంటూంటే ఏమో అనుకుంది మరి జయంతి.

★ ★ ★

ఆ ఇంటికెళ్ళిన ప్రతిసారీ కాస్సేపన్నా అతని గదిలో తచ్చట్లాడి రాకపోతే ప్రాణం నిలవదా అమ్మాయికి.

అతన్నేడిపించడం ఆమెకో సరదా.

ఓ సారలాగే బాల్కనీలోంచి...

"ఐ హేవ్ టుబీ స్పాంక్డ్ ఎట్ బెడ్ టైం" అంటూ అర్చుకుంటూ పాడేసింది. అదేంటో ఎందుకలా మడోనా పూనిందో అర్థం కాదిప్పటికీ.

అయినా అప్పుడతను మాత్రం నలుపురంగు బాగీ టర్పప్స్‌లో... లేత రంగు వివాల్డీ షర్ట్‌లో 'చైత్ర సారథి'లా ఎందుకుండాలో మరి...

"అనలా అమ్మాయి క్రోనలాజికల్ ఏజెంత?" అడిగాట్ట. మర్నాడు వాళ్ళ వదిన చెప్పింది.

'ఎద్దులా ఎదిగింది ఏంటా తలమాసిన చేష్టలని' డొంక తిరుగుడు విసుగుదలతన్ది.

అతని గదిలో ప్రతి వస్తువునూ మనసారా యాయో... అని కాస్సేపు అనుమానం వేసింది.

అసలతని తీరే అంతని తెల్సాక...

"ద మోస్ట్ ఎలిగెంట్ అండ్ యారోగెంట్ ఇడియట్" అని రోజుకు లక్షసార్లు తిట్టిపోసింది.

★ ★ ★

ఇష్టమైన దుష్టుడా!

మనసుని కోతి కర్చింది... రేపే నువ్వెళ్ళిపోతున్నావని తెల్సి!

మొన్న ఫ్రెండ్సుందరం జూబ్లీలో ఓ పోష్ రెస్టారెంట్లో దూరేం. మా 'సరిత' తెల్సుగా, ఒహటే నస. వాళ్ళింట్లో తలోపెగ్గు లిక్కర్ తీస్కోటం మంచి తీర్థం పుచ్చుకున్నంత సర్వసాధారణంట. దాని చావు తెలివి తేటల్లు నాముందే ప్రదర్శిస్తుంది.

"జిన్లో లెమనేడ్... ఓహో స్వర్గం" అని కూసిందల్లా... క్వార్టర్ బాటిల్లో ఐదోవంతుకే ఢామ్మని పడిపోయిందా దుష్టశాల్తీ.

ఇహ నా సంగతి చెప్పనా?

నాకు నువ్వే గుర్తొచ్చావు. ఒకప్పుడు అరువు తెచ్చుకున్న గైటన్స్ ఫిజియాలజీ బుక్కులో 'రీప్రొడక్షనం'తా కళ్ళు పేలిపోయేలా చదివినా అర్థం కాని విషయాలన్నీ...

నువ్వు గుర్తొచ్చిన ఆ క్షణం నా వయసర్థం చేస్కుంది. (ఈ విషయం మా నాయనమ్మతో అనకు ఎండ్రిన్ డబ్బాలు మింగుతానంటుంది!)

నాకెంత భయమేసిందో తెల్సా? నామీద నాకే జాలేసింది. నువ్వు నా దగ్గర లేవని.

ఇంకొక్కసారి తాగుతానబ్బా...

మన పెళ్ళయ్యాక నువ్వొక్కడివే... నా ఒక్కదాన్తో ఉన్నప్పుడు.

గుడ్‌నైట్ అండ్ హేపీ జర్నీ(?)

పుట్టెడు ప్రేమతో...

–నీ పిశాచి.

ఉత్తరం రాయటం పూర్తిచేసి పక్కకు వాలి గుండెలకు హత్తుకునున్న 'మోంటేకార్లోస్వెట్టర్లో' మొహం దాచుకుంది అలసటగా.

అందులోని 'మాస్క్యులైన్ ఆరోమా' చాలు... యుగాల దాహం తీర్చేందుకు.

'సన్ బ్లీచ్డ్ డెనిమ్స్' మీద ఓసారత నేస్కున్న స్వెట్టరది.

ఆ మర్నాడు అతని గది క్లోసెట్లోంచి గప్‌చుప్గా తెచ్చేస్కుంది.

బదులుగా ఓ స్లిప్పులో...

'అనగనగా హోరున వర్షం. ఆ వర్షంలో



### అపశకునం మాటకు ఆమడ దూరం

వయ్యారిభామ నగ్మాకు అపశకునం మాట వినాలంటేనే భయం. ఆమె ఇటీవల హైదరాబాదు నుండి బొంబాయికి ప్రయాణమవుతున్నప్పుడు ఒక సహనటుడు అమెకి ఎనిమిది గండాలున్నాయని అన్నాడట. ఆ మాట విన్నప్పటినుండి ఆమెకు బొంబాయి చేరుకునే వరకు గండాలే గండాలు ఎదురయ్యాయి. తాళాలు మరిచిపోవడం, సూట్‌కేస్ మిస్ కావడం, ఫ్లైట్ డిలే... లతో హడిలిపోయిన నగ్మా... ఇంక ఆ నటుడు కనిపిస్తే చాలు భయపడ్తోంది (ట)!

–రంజన



## 'నేము'లో నేముంది?

ఇది వరకు తమిళంలో మీనాక్షిగా పరిచయం చేయబడ్డ ఆమనికి 'ఆమని'గా పేరు మార్పు జరిగాక, అంతా సవ్యంగా, బాగా జరుగుతోందట. కాని తమిళులే 'ఆమని' పేరు ఉచ్ఛరించడం రాక 'అమ్మీ' అంటున్నారట. 'అమ్మీబస్'లా ఇదేంపేరని అడుగుతుంటారట, ఆమనికి. అయితే తన పేరుకు అర్థం 'వసంత'మని ప్రియ అభిమానులకు ఉత్తరాల ద్వారా తెలుపుతోందట ఆమని.

-రంజన

ఎన్నెన్నో చినుకులు... ఆత్మీయంగా ఒకానొకటిన్నర చినుకు చిటికిపోకుండా... ఆర్ద్రంగా నా నెత్తిమీద రాలిపోయి విరక్తిగా నవ్వి 'పటుక్' మని చిట్లితే... ఏడ్చిపోకు! నువ్వు నన్ను నిర్లక్ష్యం చేసిన ప్రతిసారీ 'భావుకత' నన్నలాగే టోర్నాడోలా ఆవహిస్తూంటుంది' అని రాసిపెట్టి...

ఏ ఫ్లోరిడా బీచిల్లోనో చెడ తిరిగేసి... ఒళ్ళారబెట్టుకుని హఠాత్తుగా ఇంకాస్త హైట్గా ఇంకో రెండు మూడంగుళాలు ఎత్తుగా ఐపోతే బహుశా 'టామ్ క్రూజ్' అతన్లాగే ఉంటాడేమో!

లేచి సోఫాలో పడేసిన పర్స్ తెరిచి కెలికింది. ప్రొద్దున సిటీ లైబ్రరీలో కల్సి, ఇచ్చి వెళ్ళాడామె స్నేహితుడు బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్ కోసం చేయించిన రైల్వే రిజర్వేషన్ టికెట్ని.

"నువ్వు బెంగుళూరు కాదు. బుడాపెస్ట్ కెళ్ళినా చొక్కాపుచ్చుకుని ముందుకు లాక్కోగల్ను డోంట్ ట్రైటు డేర్ మి" ఉక్రోషంగా అనుకుంది ధీర.

ఉండీ... లేనట్టుగా... అంతా భ్రాంతన్నట్టుగా రోజులు గడిపేకంటే అసలటో ఇటో తేల్చేసుకోవాలి అని నిశ్చయించుకుంది.

నిజానికి నాయనమ్మ గార్ని ఒప్పించడం పెద్ద కష్టమేం కాలేదు.

ఫలాన ఊరెళ్ళబోతున్నానంది ధీర.

"ఎందుకూ...?" వెంటనే ఆవిడ కళ్ళల్లో అనుమానం, 'లేచిపోతున్నాన్లే' అంటానికి మొహమాట పడ్తోందేమో అన్పించి...

"నీ చింపిరి వాలకం చూసి ఎవడో బుట్టలో వేసుకుపోతాడం" దావిడ.

ఫర్లేదు బెంగుళూర్లో మాధవిని రిసీవ్ చేసుకోమని ఫోన్ చేశాను. ట్రైన్లో జయంతక్క మరిదిగారు తోడుంటారు అనేసి... బుట్టలో ఏం ఖర్మ అమాంతం ఆవిణ్ణి పెద్దలోయలోకేనెట్టేసిందా పిల్ల.

నీ క్రిటికల్ ఎనాలిసిస్ థీసిస్కి కాస్తటూ, ఇటూగా ఉంటుందని మెచ్చుకున్న యూనివర్సిటీ ప్రొఫెసర్లు గుర్తొస్తే మాత్రం పిచ్చెక్కిపోతోందామెకి.

వచ్చే సంవత్సరపు పి హెచ్.డి. బ్యాచ్‌లో ధీర ఉంటుందనే గొప్ప నమ్మకాల్తో వాళ్ళుంటే తనకిక్కడ డన్నూ, కీట్సూ సైతం కుంకుడు పులుసై కళ్ళను బాధిస్తున్నారన్పించి చాన్నాళ్ళ క్రితమే బెడ్ కిందికి నెట్టేసింది వాళ్ళందర్నీ.

ఇతనేమో...

ఓ 'వెర్రి కిటెన్ కుంకాయి'కి, ఈ 'గ్రేట్ డేన్'కి ఏ అక్షాంశం మీద ప్రణయం సాధ్యం అన్నట్టు మైళ్ళదూరాన నిలబెట్టేస్తాడు:

అంతే...

అతనూ... తనూ అపోలో... డాఫ్నీల్లా ఏ యూరోపియన్ చిత్రకారుడి లాండ్ స్కేప్స్ లోకో రెక్కలు కట్టుకు ఎగిరిపోతున్నట్టు కలలుకనే మనసుకాస్తా, వికారంగా...

వర్షానికి తడిసి మునగదీసుక్కూర్చున్న కాకిలా ఐపోతుంది.

ఈడ్చీడ్చి తంతున్నా, చొంగలు కారుస్తూ అతని కోసం బొక్క బోర్లా పడ్తోన్న 'వెధవ మనసు'ని విశ్లేషించుకుంటూ ప్రొద్దుట్నుంచీ ఏం తినక పోవటంతో కడుపులో భయంకరమైన ఆకలిమంట.

డోర్ తెర్చుకువెళ్ళి... బాల్కనీ ఉయ్యాల్లో కూర్చుంది.


ఆ సాయంత్రపు నీరెండని వడగడ్తూ బాల్కనీ నానుకుని ఎదిగిన 'సిల్వర్ ఓక్'లను చూసినా 'అతనే' గుర్తొస్తాడామెకి.

ఎత్తుగా, బలంగా, లయగా, సెక్సీగా... ఓహ్.

'అంత గొప్ప విరైల్ బ్యూటీనిచ్చి మనసుని మట్టితో చేసాడేంటో దేవుడు' నిట్టూర్చిందామె.

★ ★ ★

"మా మనూ రేపు బెంగుళూర్ వెళ్ళి



పోతాడు కదా! తనకి పచ్చళ్ళంటే ఇష్టం. మళ్ళీ సర్దేం దుకు టైం ఉంటుందో ఉండదోననీ..." చేస్తోన్న పని క్షణకాలం ఆపి... ధీరవైపు చూసి చిరునవ్వుతో అంది జయంతి.

లోలోపల గిలగిల్లాడుతూ పైకి నిర్లక్ష్యంగా ఉంటానికీ నానా పాట్లూపడుతున్న ఆ అమ్మాయిని చూస్తే బాధగా ఉందామెకి.

అతను 'డైవోర్స్' అని చెప్పినప్పుడు చిరునవ్వుతో కొట్టి పారేసిందా పిల్ల.

తల్లి లేచిపోయిందనీ... తండ్రి సూసైడ్ చేస్కున్నాడనీ... ఉంటేగింటే మీకే ఉండాలి నాపట్ల అభ్యంతరం అంటుంది గట్టిగా మాట్లాడ్తే.

అతని భయాలూ, అభిప్రాయాలూ అతనివి. మూడేళ్ళ ప్రేమ ముచ్చటగా మూణ్ణెళ్ళు కూడా వివాహబంధాన్ని నిలపలేకపోవటం అతని కో షాక్. తనేం చెయ్యగల్దు.

"జయక్కా... అసలంత దుర్మార్గపు మరిదిని ఇన్నాళ్ళూ భరించావంటే... నిన్నసలు దేవతనాలి."

గోంగూర పచ్చట్లో పెట్టినవేలిని చప్పరిస్తూ గొణిగింది.

"అదేం పాపం! నిన్నా మొన్నటిదాకా దీపక్ మల్హోత్రా అనీ, ఇంద్రుడనీ, చంద్రుడనీ తెగ పొగిడావే..."

"అప్పట్లో నా మెదళ్ళో 'సెరిబ్రమ్' బదులు ఇంత కంపోస్ట్ ఎరువుండిందిలే. ఈ మధ్య మాత్రం లెఫ్ట్ నుంచి 'పిక్‌పాకెట్లా', రైట్నుంచీ 'మెఫిస్టోఫిలిస్' లా కన్పిస్తున్నాడు."

రాత్రి పదవుతూంటే... ఎలాగైనా ఉత్తరం అందించాలనే తపనతో వెళ్ళి కడుపుమంటతో ఏదేదో అన్నా-

ఇంటికొచ్చి మంచమెక్కాక పుట్టెడు దిగులు ముంచుకొచ్చింది. తీరా ట్రైన్లోచూసి కిందికి నెట్టేస్తేనో... ఆలోచనల్తో 'ఫెన్సింగ్' చేస్తూ ఎప్పుడు పడుకుందో ఆమెకే తెలీదు.

★ ★ ★

చేతికింద గరగరమని తగల్డంతో మూసుకుపోతున్న రెప్పల్ని బద్ధకంగా విప్పింది ధీర.

నిద్రలో... పక్కకు పడేసిన కుడిచేతికింద... టిష్యూ పేపర్లో... 'తూజా' ఆకులమధ్య ముద్దు ముద్దుగా... స్నిగ్ధత ఒలకబోస్తూ ఒదిగిన మూడు ఎర్రగులాబీలు... వాటిల్లో ఇరుక్కున్న అరచేతి వెడల్పు మల్లెపువ్వులాంటి కార్డూ.

## గగన మార్గాన రామాయణం

ఇటీవల 'సంత్ మురారీబావు' అనే రామ భక్తుడు ఒక ప్రత్యేక విమానంలో రామాయణ గాధను పారాయణం చేశాడు. ఒక విమానాన్ని అద్దెకు తీసుకుని, అందులోని వెనుక సీట్లు తొలిగించి, ఒక పీఠాన్ని ఏర్పరిచి, రాముణ్ణి ప్రతిష్టించి, 'పుష్పక రామకథ' ను ఆలాపించాడు. న్యూయార్క్‌లో ప్రారంభమైన ఈ గీతాలాపన చికాగో, ఫిజీ, న్యూజిలాండ్, సింగపూర్, బొంబాయి నైరోబీల మీదుగా లండన్, టొరంటోలను చుట్టి న్యూయార్క్‌ను చేరింది.

-రంజన

ఓ క్షణం 'ఆ(ఏంటోలే'... అన్పించింది.

ఆ ఉత్తరక్షణం, అమాంతంగా తీసుకుపోయి 'నయాగరా' కింద నిలబెట్టినట్టయ్యిందామెకు. తనెక్కడుందో అర్థంగాక తెల్లమొహం వేసింది.

ఒక్కదూకులో బెడ్ దిగి... మెట్లమీంచి క్రింది హాల్లోకెళ్దామనుకుందల్లా, గది తలుపుకి రాత్రి వేసిన 'బోల్టు' వేసినట్టే ఉంటంచూసి ఆ పిల్లకు కంటిచూపు తప్ప నోటంట మాట రాలేదు.

కాస్సేపటికి... తమాయించుకుని, వీపు చరుచుకుని గాలికి సన్నగా కొట్టుకుంటోన్నబాల్కనీ డోర్ తెరిచి సాలోచనగా కిందికి చూసింది.

క్రిందపడ్తే విరిగేకాళ్ళూ, చేతులు మనవి కావనుకుంటే... వరండా గ్రిల్స్ మీదగా బాల్కనీలోకి దూకటం అరటిపండుతిని తొక్కవతల పారేసినంత ఈజీ.

ఓ సారెప్పుడో వెధవపన్జేసి తనే దూకొచ్చినట్టు గుర్తు.

"మరీ మూడు గులాబీల కథేంటబ్బా!"

తనకి రాబోతున్నది ఇరవైమూడేళ్ళు గాని మూడు కాదే... తలవిదిలిస్తూండగా...

చప్పున సందేశం స్ఫురించేసరికి ఆ పిల్ల బుగ్గలు రాగరంజితాలయ్యాయి.

ఉత్కంఠతో గుండె నిమిషాన్కి వెయ్యిన్నూట యాభైసార్లు కొట్టుకోవటం మొదలెట్టింది.

కళ్ళు మూస్కుని ఆ ప్రాతఃకాలపు చిరుగాలిని గుండెల్నిండా పీల్చుకుంది.

అది అమెరికన్ స్టయిల్.

కాపోతే... "హౌకం ఇటీజ్ పాజిబుల్"? అన్న సంభ్రమం. రివ్వున గదిలోకి దూసుకుపోయి పరకాయించి చూస్కుంది.

ఆ గది ముగ్ధమోహన రూపానికి మూర్ఛ రాబోయిందాపిల్లకి.

దుక్కిదున్నినట్టున్న పక్కదుప్పట్లూ...

గోడలకెడాపెడా అతుక్కుపోయి నిక్కుతూ నీల్గుతూ చూస్తోన్న

పాట్రిక్ స్వేజీ...

ఇమ్రాన్ ఖాన్...

బోరిస్ బెకర్ వగైరాలు

గదిమూల కుదురుగా ఉండాల్సిన ఫ్లవర్ పాట్ కాస్తా లక్షా ఎనభై సొట్టల్తో సోఫా మీద...

'ఉత్త పిచ్చి ఎచ్చి బుచ్చి' అనుకునుంటాడు కదూ!

"ముందు తెలిసెనా ప్రభూ..." అని బహుశా దేవులపల్లివారు ఇలాంటి సందర్భంలోనే వేడుకొనుంటారు.

కాస్సేపు నొచ్చుకుంటూ... కాస్సేపతన్ని, చెప్పాపెట్టకుండా వచ్చిపోయినందుకు మనసులో రక్కుకుంటూ గదిపేసాక విష్యం గుర్తొచ్చి చేతులు వణుకుతూంటే... కార్డుని గమనించింది.

'షార్ట్‌హేండ్'... రెండే లైన్లుంది.

ఏం గీకుంటాడబ్బా? 'హౌకుడ్‌యు బీ సో లవబుల్ అండ్ కిస్సబుల్' అనిగాని రాసేడా... ఏమో!

సరితా వాళ్ళ తమ్ముడుగాడు బియ్యే ఆఫీస్ మానేజ్‌మెంటన్నట్టు గుర్తు. వాడి గడ్డం పుచ్చుకుంటే సరి.

క్షణంలో మొహం కడుక్కుని, కార్డు నైటీజేబులో కుక్కి 'సన్నీ' స్టార్టుచేస్కుని రయ్(న పోతూంటే... ఆ పిల్ల నాయనమ్మకేం అర్థంగాలేదు.

"ఆరుదాటందే... ఒంటిమీది నైట్రస్సు విప్పకుండా ఏం రాచకార్యాలు వెలగబెడదామనీ?"

"కన్పించట్లే... తపః ఫలోదయమైంది!" అప్పటికే గేటుదాటేసింది ధీర.

"ఎక్కడా...?" అయోమయంగా అరిచిందావిడ.

"పోనీ 'కుమారసంభవాన్ని' ఎరుగుదువా? సరితతో అర్జంటు పని పడింది. ఐదు నిముషాల్లో వస్తా. ఈలోగా ఆలోచిస్తూండూ..."

వీధిలోంచే అరుచుకుంటూ పోతూంటే నాయనమ్మా, తాతగార్లు తెల్లబోయారు.

ఆ అరుపులసారం చూచాయగా అర్థమైన జయంతి మాత్రం... ముసిముసిగా నవ్వుకుంటూ భర్తని లేపేందుకు పడగ్గది వైపు నడిచింది!